# రక్షాబంధనము

చిల్లరిగె స్వరాజ్యలక్ష్మి

రాజపుత్రస్థానపు సరిహద్దులలో గోద్వారపు కోట సభాభవనమందు కార్యనిశ్చయసభ జరుగుచున్నది. సభ మధ్యమున మెత్తనిదిండుపై కూరుచుండిన తెల్లగడ్డపు వృద్ధుడు మహారాజా మాన్సింగ్. అతని ముఖవికాసము తప్పినది. అతని చుట్టు కూర్చుండిన సభికుల మానసములుకూడ దుర్భర చింతాక్రాంతములయినవని వారి ముఖములు చెప్పక చెప్పుచున్నవి. వారట్లు విచారగ్రస్తులగుటకు తగు కారణము లేకపోలేదు. మాన్సింగు మొంగలాయా చక్రవర్తిక్రింద నొక సామంతరాజు. చక్రవర్తి దక్షిణాపథముపై దండెత్తెను మాన్సింగు కుమారులు తమ సేనావాహినులతో చక్రవర్తి వెంటవెళ్లిరి.

నాగూరు రాష్ట్రములో అప్పటియున్న సేన అతి స్వల్పము. ఈ లోపమును చూచి రాజ్యమును కబళింప నిదే సమయమని గుజరాత్ నవాబు ఫిరోజిషా ప్రచండసేనతో నాగూరుపై దండెత్తివచ్చెను. ఆ నవాబునెదుర్కొని యుద్ధముచేయగల సైన్యము అప్పటికి మాన్సింగువద్దలేదు.

కాబట్టి ఆ ప్రభువు తన అంతఃపురస్త్రీలను వెలగల బంగారునగలను రత్నసరులను అంతకంటె వెలగల తన కుమార్తెలను తక్కుంగల బాలబాలికా పరిజనమును వృద్ధులను గోద్వారు కోటలోనికి పంపివైచి, చలువరాతితో నిర్మింపబడిన రాజసౌధముతోకూడ నాగోరుకోట శత్రువు ఏమైన చేసుకొనిమ్మని విడచిపెట్టి తాను గోద్వారుకు వెడలిపోయెను.

గోద్వారపు కోట :— గోద్వార్ కోటలో చాల కొట్లును గాదెలును ధాన్యపు దినుసులతో నిండియున్నవి. కోటలోనున్న యోధుల సంఖ్య మిక్కిలి తక్కువగానున్నది. కోట బురుజులు విశేష వైశాల్యముతో నొప్పుచున్నవి. కోట గోడలు బలమైనవేకాని గుజరాత్ నవాబు క్రిది తురక సేనలు కోట గోడలను చుట్టుముట్టినవి. కోటలోనున్నవారు బలవన్మరణము పాలుగావలసినదేనా!

ఇటునుండి పరాకసలమునకు మరాము మార్చ్బద మన్న మార్గము వేరొండుగానరాదు. పోని శత్రువునకు లొంగిపోయి ప్రాణములు దక్కించుకొందమన్నచో త్రిలోకసుందర్యులగు రాజపుత్రస్త్రీలు మానము గోల్పోయి తురుష్క పురుషుల చేజిక్కెదరు. చెడుబ్రతుకు బ్రతికవలెను. మానవతులకు అంతకంటె మరణమే మేలు. కాబట్టి మానహానియై బ్రతుకుటకంటె వారి పవిత్రశరీరములు శుచులలో నెల్ల శుచియగు అగ్నిదేవునకు సమర్పించి జోహారొనరించుటయే మేలనుకొని అందుకు ఆయత్తపడుటకు నిర్ణయించుకొనిరి.

అలోపుగా సంధికై రాయబారములు పంపుచు కార్యము తెమలనీయక నీళ్లనాన్పుచు వలయునంత కాలహరణము చేయదలచిరి. ఇట్లు కార్యనిశ్చయము జరిగినతరువాత సభికు లొక్కొక్కరే తమతమ మందిరములకు తిరిగివచ్చిరి. వారిని వారి వారి స్త్రీలు ఏమి చేయ నిశ్చయించినారని ప్రశ్నింపజొచ్చిరి. అందరికంటె రాజకుమారిక పన్నాబాయికి కలిగిన ఆత్రుత వర్ణింపనలవికాదు.

పన్నా అనగా వజ్రమని యర్థము వజ్రమువలె మహోజ్వలప్రభతో వెలుగు సుందరమూర్తియగుటచే ఆమెకాపేరు సార్థకమగుచున్నది. ఒక్క సౌందర్యమే కాదు బుద్ధిబలముకూడ నిశితమై ఉజ్వలముగ ప్రకాశించుచున్నది.

రాజపుత్రస్థానములో సాధారణముగ పుత్రికాజననము దుర్భరమైన భారము. బహువ్యయ కారణముగాన ఒక దురదృష్టముగ భావించుచుండెడివారు "మగ మాణిక్యములు ఆడ చిత్తగొట్లు" అను సామెత మిక్కిలి నిజమని చెప్పవలెను. కాని మాన్సింగునకు పన్నా విషయమట్టిది కాదు. మాన్సింగు సంతానములో పన్నా కట్టకడపటిది. అతని భార్య పన్నా జన్మించిన స్వల్పకాలమునకే కాలధర్మము నొందెను.

పన్నా తల్లిని మాన్సింగు ఎంతో ప్రేమతో ఏలుకొనుచుండెను. ఆమెకు ఈ పన్నా ఒక్కర్తే

కుమార్తె. మాన్నింగ్ పన్నాను ప్రాణతుల్యముగ పెంచుకొనుచుండెను.


పన్నా పెరిగి పెద్దదగుచుండ తల్లిఛాయ లామెలో చక్కగా పెంపొందుచు వచ్చెను. పదు నాలుగేండ్ల ప్రాయమున్నకు పన్నా తల్లి నోటినుండి ఊడిపడినట్లు మూడుమూరులా తల్లి పోలి యున్నది. ఒక్కొక్కప్పుడు మాన్నింగ్ తన కూతును చూచుకొని - ప్పుడు గతించిన భార్య అమృతపానము చేసి తిరిగి లేచివచ్చినదా ? అని అనిపించుచుండెను.

అట్టి కారణముల చేత దుఃఖభాజనమైన మాన్నింగ్ జీవితమునకు పన్నా చిరునవ్వులు ముద్దు మాటలు అమృతోపమానములై అంధకారబంధుర మగు తన జీవితమున పండువెన్నెలలు గాయు చుండెను. ఈ స్థితిలో కర్తవ్యనిశ్చయము జరిగి రాజసభలో తమ స్త్రీలు అవసరమునుబట్టి జోహా రొనర్చి తమ శరీరముల నగ్నికాహుతిగా సమ ర్పించుకోవలసిన దురవస్థ సంభవించెను.

కనుక అందుకు సిద్ధముగా నుండుమని హెచ్చ రించుటకు మాన్నింగు అటకు వచ్చినాడు. వచ్చిన వాడు అపారముగ కూలబడి ఏమిచెప్పుటకు నోరాడక వెలవెలబోయి కాలిచూపులు చూడ సాగెను. చుట్టును మూగిన కుటుంబములు 'కొంప మునిగినట్లున్నది, 'ఏదో ఒక కీడు మూడనున్న ది' కన్నుల నీరువెట్టుకొని గ్రుక్కిళ్లు మ్రింగు చుండిరి.

ఎవరైన ప్రశ్నించినను ఏమిచెప్పుటకు నోరాడక మాన్నింగ్ మౌనమువహించి మారుపలుకక యుండెను. కుందకు తనకత్యంత ప్రాణపదమయిన ముద్దులకూతురు తండ్రిని జేరవచ్చి ఏమండీ నాయన గారూ ! మరొకలాగున్నారేమి ? ఏమి జరిగినది ? మన నాయకులేమి నిశ్చయించినారు ?


ఈ విధంగా బార్లీ గంజిని చేయడం సులభం




రెండు టీస్పూనుల బార్లీని ముద్దగాచేసి. ఒక పైంటు నీళ్లలో కలిపి ఐదు నిమిషములవరకు కాగనిచ్చి. రుచికి ఉప్పునో, చక్కెరనో చేర్చాలి. ఎంతో తేలికగా ఐదు నిమిషాలలోనే మీకు రుచికరంగా. హాయిగా ఉండే పానీయం, తయా రౌతుంది-జబ్బుగా ఉన్న రోగులకూ, జబ్బుపడి తేరుకుంటూ ఉన్నవారికీ చాలా ప్రశస్తమైనది.

మంచి గింజలను పిండిచేసి తయారుచేసిన ప్యూరిటీ బార్లీ సీలుచేసిన డబ్బాలలో ప్యాకు చేయబడుతున్నది. ఇది పెరల్ బార్లీ కంటె ఎనిమిదిరెట్లు ఎక్కువ శ్రేష్ఠమైనది. ఇందు వల్ల ఎంతకాలమూ, శ్రమా మీకు కూడవస్తాయో ఆలో చించండి.

ప్యూరిటీ ఇండియన్ బార్లీ

అట్లాంటిస్ (ఈస్టు) లిమిటెడ్., 20-1, చెట్లా రోడ్, కలకత్తా.

దక్షిణ ఇండియాకు హోల్ ఏజంట్లు :

ప్యారీ అండ్ కో లిమిటెడ్., పోస్టు బాక్సు 12, మద్రాసు.

అని గ్రుచ్చిగ్రుచ్చి అడిగినను ఏమి చెప్పుటకు నోరాడక మిన్నకుండెను.

తుదకు ఒక పెద్ద నిట్టూర్పువిడిచి చెప్పలేక చెప్పలేక ఇట్లనెను. 'అమ్మా చెప్పుటకేమున్నది? తల్లీ! ఏదేవుడయినను అడ్డుపడినగాని మనకందరకు త్వరలోనే దుర్మరణమాసన్నమయినట్లు భావించు' కొని అందుకు మీరెల్లరు సిద్ధముగా నుండవలయునను దుర్వార్త వినిపించవలసిన దుర్గతి మాకుపట్టినది. ఇది ఏమని—మీకు ఏమని వినిపింతును? శుభమా! శోభనమా! విజయవార్తా! అని గ్రుడ్లనీరు గ్రుక్కుకొని చాల దైన్యమునొందెను. ఈ ఘోరవార్త విని కొందరు దైవఘటితమున కెదురేమున్నది? కానున్నది కాకమానదు. దీనికి చింతయేలనని నిరాశతో కొందరూరకుండిరి.

కొందరు దుఃఖముపట్టలేక అప్పుడే మరణమాసన్నమయినట్లు కన్నీరుమున్నీరుగా రోదనము చేయుచుండిరి. మరికొందరా విచారమును పట్టలేక పెద్దపెట్టున బావురుమని యేడ్వజొచ్చిరి. మహారాజ మాన్సింగుతల్లి శతవృద్ధు ఎంతో నెమ్మదితో "ఈ శరీరము ఎప్పుడైనను అగ్నికి ఆహుతి కావలసినదే. ఇటువంటియాపత్సమయమున శౌర్యధైర్యములతో మృత్యువునాహ్వానించి గౌరవముతో జీవము చాలించుటకంటె రాజపత్నులకు, పుత్రికలకు కావలసినదేమున్నది? అని మరణ నిశ్చయమును సంతోషముతో నెఱిగించెను.

కొందరు ఔను, అదే బాగున్నది, మానవతులకు మానభంగముకంటె మరణమే మేలు అని యనుకొనిరి. మానవ చిత్తవృత్తులన్నియు నొకరీతి నుండవుగదా! జన్మ ఎత్తినందుకు అన్నివిధములు సౌఖ్యపడవలసిన సమయములో ఈ మబ్బులేని పిడుగు ఏలపడవలెను? అనుచితమైన ఈ అకాలమరణ సన్నివేశమేమి? ఈ దురవస్థ బాపుకొనుటకు ఉపాయమేలేదా? అని కొందరు యోచించుచుండిరి.

బాలబాలికలు పెద్దలిట్లు ఎందులకై కళవళపడి యాక్రందనము చేయుచున్నారో గ్రహింపనేరక బిక్కచరచి వింతగా చూడసాగిరి. ఈ మాటలను ఈ చర్యలను చూచినపుడు పద్మాబాయి ఏమి చేసెనో? ఎట్లుండెనో? తెలిసికొనుటకు మీరు కుతూహలపడుట సహజము.

ఆమె పితామహివలె మృత్యుదేవతను కౌగలించుకోవలెనని కోరుకపడలేదు. గుండె బేజారు చేసుకొని కన్నీరుకార్చుచు పిరికిపెద్దమ్మలవలె బావురుమని ఏడ్వనూలేదు. ఎవ్వరితోడనూ ఏమియు మాట్లాడనూలేదు.

నిశ్శబ్దముగ నటనుండిలేచి మెల్లగ అడుగులువేయుచు సమీపమున పాలశిలానిర్మితమయిన గోడగవాక్షమునకు చేరి మోచేతిపై శిరస్సునాన్చుకొని నిలుగబడి ఎదుట కానవచ్చు రమణీయదృశ్యమును చూచుచు గాఢముగా నాలోచించుచుండెను.

అప్పటికి సూర్యుడస్తమింప బోవుచుండెను. కొంతసేపు ఆ చూడ్కులు పడమటి కొండలపై మిథ్యాసంచారము చేయుచుండెను. కొంతవఱకు ఆమె కనులట్లు మిథ్యాసంచారము చేసినను ఆ తరువాతకూడ అట్లేచేసిన వనజాలదు. ఏలనగా ఆమె కన్నులిపుడు దూరపు సూదికొండ శిఖరముపై అగి నిలచియున్నవి.

సూర్యాస్తమయానంతరము క్రమ్ముకొనివచ్చు సంధ్యాచీకటులలో ఆ శిఖరము దృశ్యాదృశ్యముగ నున్నది. ఆ కొండవైపు ఆమె తదేకపనిగ చూచుటలోకూడ విశేషార్థమున్నది. పద్మాబాయి "భావాంబరవీధి విశ్రుతి విహారిణి" ఆరికొండ శిఖరముపై ఈసరికి ఆమె ఎన్నో గాలిమేడలు భావనా ప్రపంచమునకట్టినది. కారణమేమందువా?

ఆ పర్వతముపై ఉమేద్‌సింగు అను రాజకుమారుని మేడయున్నది. రెండేండ్లక్రిందట తన తండ్రిగారికి తోడువచ్చి నాగూరు రాజవీధుల నతడు అశ్వారూఢుడై విహరించినపుడే ఆమె మనస్సు ఆ రాజకుమారునిపై లగ్నమయినది. ఆ ప్రాంతపు భిల్లుదొంగల పితూరీల నణచుటకు తన తండ్రికి తోడుపడి మగల తలయొత్తకుండ అతడా యల్లరుల నణచివైచెను.

లబ్ధవిజయుడై రాజకుమారుడు పురవిహారము సలుపునపుడు అతని సుస్వరూప శౌర్యధైర్యములకు ముగ్ధయై కన్యఅయిన పద్మా తన చిత్తమున నతనిని మెచ్చుకొనెను. అంతేకాక అప్పటినుండి ఆమె కాతనియందు ప్రేమాంకుర ముదయించెను. పెండ్లియాడిన నట్టి సుకుమారరూపుని వీర్యవంతుని సౌందర్యఖనిని సౌదవీరుని అశ్వికశ్రేష్ఠుని చెట్టబట్టవలెనని మనంబున దృఢంబుగ నిశ్చయించుకొన్నది. అప్పటి కా రాజకుమారుడు బాలుడనియే చెప్పవచ్చును. అప్పటిలో నా సంబంధమయినను కావచ్చును.

కాని యథార్థ ప్రేమవాహినికి ఎన్నడును సరళగతి లేదుగదా? దానికంతటను అడ్డుగట్టే; ఎల్ల ఎడల అంతరాయములే, ఏమనగా మరికొన్ని రోజులకే ఆమె తండ్రి మానసింగునకును. అరి

కొండ సంస్థానమునకును సరిహద్దులదగ్గర తగవులు వచ్చినవి. అంతవరకు వారిరువురు ఎంతో స్నేహముతోనున్నను ఇటీవల అత్యంత విరోధమేర్పడినది.

ఆ వైరము రణముక్రింద పరిణమించలేదు. కాని స్నేహభావమునకు మాత్రమే భంగము వాటిల్లినది. ఈ రెండు సంస్థానములమధ్య వివాహాది శుభకార్యములు తలపెట్టకూడనంత విద్వేషములు పెచ్చుపెరిగినవి. పెద్దవారలిట్లు కలహించుచుండగా పద్మాకుమారి తన మనసులో తానే వరుడు రేయోయావ్వనపురుషుని, సౌందర్యరాశిని, ప్రప్రథమమున వీరునిగా నిర్ణయించుకొనినదో నాటినుండి తన మనసును మరలించుకొనలేకపోయినది. సరిగా ఎల్లవేళల నీతనిగూర్చి ఆమె హృదయమున తీయనిభావము ఉప్పతిల్లుచుండెడివి.

అట్టితరి నామె ఈ పడమటి గవాక్షముకడ కూర్చుండి అరికొండ శిఖరములంక ప్రేమైకదృష్టులతో చూచుచుండుట పరిపాటి. ఈ అలవాటు చొప్పునకూడ యామె దృష్టులు అరికొండ శిఖరములచేత నాకర్షితమయినవి. అట్లు చూచుచుండగా నామె మనస్సునందు మెఱుపుమెరసినట్లు ఒక చక్కని యోచన పొడసూపెను.

ఆనందమూలముగా నామె కనులు వికసించెను. గుండెలు దడదడ కొట్టుకొనసాగెను. ఏమి! ఈ కష్టసమయమున అరికొండప్రభువునే ఏల సాయముకోరరాదు? తప్పక కోరవలసినదేనని ఆమె దృఢముగ సంకల్పించెను. ఏవో స్వల్ప అభిప్రాయభేదములు గ్రహచారవశమున కలిగిన కనుకొందము అయితేమాత్రము మహమ్మదీయులు తండోపతండములుగ వచ్చిపడి మనల నిర్మూలము చేయునపుడా ఈ కుక్కలాటలు? ఈ సమయములో రాజకుమారికలు ఆత్మసంరక్షణార్థము సమర్థులయిన రాజపుత్రులకు స్వర్ణకంకణములంపి 'రక్షాబంధ భాయీలు'గా తోడ్పడమని కోరుట బహుకాలమునుండి ఆచారమైయున్నది. రాజకుమారిక పంపిన రక్షాబంధము నంగీకరించి క్షాత్రము గల రాజపుత్ర వీరుడెవడైనను తత్క్షణము బయలుదేరివచ్చి మానవతులకు తోడ్పడి తీరవలయును.

గజేంద్రుని మొరవినిన విష్ణుభగవానునివలె నావిర్భవించి సంకటస్థితి రక్షించి తీరవలసినదే. ఈ రక్షాబంధకంకణ మంగీకరించిన రాజపుత్ర వీరులు తదంగీకార సూచకముగ స్వర్ణభూషణములను సరిగజరీపట్టుచీరలను రాకుమారికలకు కానుకగా పంపుటయును గలదు. ఈ విషయమై నాయనగారితో మాట్లాడదలచుగాక అని యామె తండ్రిని సమీపించెను. మహారాజా మాన్సింగ్ రెండుచేతులతో తల పట్టుకొని నిరాశతో నిట్టూర్పులు పుచ్చుచు కూర్చుండెను.

ఆ దైన్యమూర్తిని చేర నరిగి కుమార్తె మెల్లన నిట్లనెను. 'నాయనగారూ దయచేసి నాతో ఆ గవాక్షమువద్దకు రాగలరా' అని యడిగెను. 'అయ్యో అలాగే వస్తానమ్మ రాకేమి? పద!' అని కిటికీవద్దకు వెళ్లెను. అంత ఆమె నాయనగారూ! మిమ్ముల నెప్పుడైన అరికొండ ప్రభువు లవమానించిరా? మీ ఎడల మీ పౌరుల ఎడలను నీచముగా ప్రవర్తించిరా? మీ మధ్య క్షమాశాంత భావములకు తావులేదా? అని యడిగెను. "లేదు ఒకనూరుసంవత్సరములనుండి మా రాజ్యపు సరిహద్దులలో కొంతభాగము వారిదని అరికొండవారను చున్నారు. ఈ పిల్లవాడుకూడ ఆ పాటే పాడుచున్నాడు. ఆ గాద్రాప్రదేశము సారవంతమయినది గాదు. మఱియు నిసుకనేలయగుటచే ఫలవృక్షములకు గాని తదితరపంటలకు గాని నిరుపయోగము. ఆ ఇసుకనేల తమదని వారనుటకు కొంతకారణముకూడ లేకపోలేదు. తప్పుగానో ఒప్పుగానో మా యధీనమందున్న భూమి, మంచిది కానీ, కాకపోనీ, వారిదనుచున్నప్పుడు మనము అందుకు ఒప్పుకొంటిమేని మనకు చిన్నతనము కాదా! అగౌరవము కాదా? అందుకే అటు వారికిని మనకిని కొద్దములయిన రాయబారములు నడచినవి. నీ యన్నలు దక్షిణాపథమునుండి తిరిగి రాగానే ఆ ప్రదేశ మెవరిదో నిశ్చయమగుటకు వారికిని మనకిని యుద్ధము జరుగగలదు.

ఆ చిన్నవాడు మంచి శౌర్యధైర్యములు గల రాజపుత్రయోధుడు. ఈ మధ్య భిల్లుదొంగలపితూరీలో మన పక్షమున యుద్ధము చేయవచ్చినప్పుడు వానిని చూడగనే వానియందు నాకు పుత్రవాత్సల్యము గలిగినది. ఇప్పుడదంతా ఎందుకమ్మా కుఱకలు కొట్టుచుండ కూర్చున్న చుక్క ఎదురనుకొనుటేమి లాభము' మహమ్మదీయసైన్యము వచ్చి ఎదురెదురుగ మన కోటను చుట్టుముట్టినారు. ఎన్నో దినములదాక లేదు—కొన్నిగంటలలో మనవంశమునకు దుంపనాశము తప్ప వేరు గత్యంతరము కానరాకున్నది. అన నామె 'నాయనగారూ! మీరు చనుపచ్చి మన్నించుచున్నందున నే నొక విన్నపము చేయ సాహసించుచున్నాను.

అరికొండప్రభువగు ఉమేద్‌సింగును కంకణమంపి మనల రక్షింప రక్షాభాయిగా వేంచేయ

మని సంకేతమంపుటకు తన రసుజనీయు చేదుచున్నాను. అట్లుండునవారు సకలసైన్యములతో మనకు తోడ్పడి ఈ యూపద్రవసముద్రమును తరింప జేయగలరు. అను ఈ మాటలకు మాన్సింగు మహా కుపితుడై ఇట్లనెను. 'ఇప్పుడే తురకలు మనమీద దండెత్తబట్టి కాని మన మీ పాటికి అరికాండ్లకు దుర్గముమునకు గట్టిగా శిక్షించి వారికి బుద్ధిచెప్పి యుందుము.

అటువంటివారిని మనమిప్పుడు 'శహాయుని సాయ మడుగుకొందుమా? అటువంటి ఆలోచన చేయకుము. చావునకన్న చావున్నదా? ఈ నీచమున కొడబడుటకంటె గౌరవముగా చచ్చుట మేలు, మరి యీ ప్రసంగము నా దగ్గర తేవలదని అతడా రక్తనేత్రుడయ్యెను.

అయినప్పటికి నాతని నెట్లు లొంగదీసి యొప్పించవలెనో ఆ విధానము పన్నాకు తెలిసినట్లు వేరొకరికి తెలియదు. ఇట్టి రక్షాబంధకంకణములు రాజపుత్రిక లొకప్పుడు మహమ్మదీయ యువకులకు కూడ పంపిరి. ఇప్పుడీ రాజకుమారిక కంకణమంపిన తప్పేమి?

తురకలందరు నేకమై రాజపుత్రులపై పడుచున్నప్పుడు స్వల్పభేదములను మరచి రాజపుత్రులేకమై పోరాడకున్న రాజపుత్ర యోధులందరికిని ప్రళయము రాగలదు. ఇంకొక సంగతికూడ ఆలోచించవచ్చును. ఈ వేళ నాగూరుతోడ గుజరాతు మహమ్మదీయుల కలహమైనప్పుడు రేపు అరికాండకు కూడ అదేగతి పట్టవచ్చునని హేతువులను చెప్పగా కనబర్చి ఎన్నో ముద్దుమాటలాడి మురిపెములు చూపించి తుదకు తమమీద ఎలాగయితేనేమి కంకణ మంపుటకు తండ్రి యనుమతి బడసినది.

పన్నా పంపనెంచిన కంకణము బంగారు గొలుసులతో రచింపబడినది. గొలుసులమధ్య ఇంద్రనీలములును వజ్రములును నేర్పుగా స్థాపింపబడినవి. ఆ కంకణ మెవరిచేత పంపవలెను? పెక్కుతరములనుండి ఈ సంస్థానమును బహు విశ్వాసముతో కొల్చుచున్న కుటుంబములో 'బన్నీడు' అను ముద్దుపేరుగల చిన్నవాడొకడుండెను.

వాని చేతికిచ్చిపంప నిశ్చయించిరి. ఆ బాలుడు పదునాల్గు పదునేను వత్సరముల వయస్సుగలవాడు. పని కష్టసాధ్యమయినదయినను చేసెదనని ఈ కంకణము మేద్ సింగున కందిచ్చి సేనలతో తోడెత్తునని ఉత్సాహముతో ఎగిరి గంతులు వైచుచు హనుమంతునికి దక్కిన కీర్తి నాకును దక్కవలెనని అంగీకరించినాడు. విలంబము


# ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్స్చేంజిప్లేస్.
కలకత్తా.

•

చెల్లించిన మూలధనము :

రు. 2 కోట్లు

రిజర్వుఫండు :

రు. 40 లక్షలు

•

జి. డి. బిర్లా
చేర్మన్

బి. టి. ఠాకూర్
జనరల్ మేనేజరు

•

ఇండియా బర్మాలలోని ముఖ్యమైన అన్ని పట్టణములలోను నగరములలోను బ్రాంచీలు కలవు. ప్రపంచ మంతట ఏజన్సీ ఏర్పాట్లు చేయబడినవి.

లేకుండ వెంటనే బయలుదేరెదనన్నాడు.

ఇసుళ్లవలె తురకలు వచ్చి కోట చుట్టుముట్టుచున్నారు. ఇప్పటికింకను దండు పలుచగనే యున్నది రాత్రి చీకటిలో జారవచ్చు. తెల్లవారిన కొలది దండును తప్పించుకొనుట కష్టసాధ్యము. శుభస్య శీఘ్రము. లేడికి లేచినదే ప్రయాణము అన్నాడు బన్నీడు. "క్షేమముగబోయి లాభముగ రాగదన్న" అని పెద్దలు వానిని ఆశీర్వదించిరి. ఈ ఆశీస్సుల నందుకొని ఆ బాలకుడు మహోత్సాహముతో వెంటనే నిర్గమించెను. కోట బురుజులమీదనుండి త్రాటితో వానిని వెలుపలకు క్రిందికి దింపిరి.

కోట గోడచుట్టును కమ్ముకొనియున్న గండశిలలమధ్య బన్నీడు లేడికాళ్ళవంటి తేలిక అడుగులతో వేగముగా పోవుచుండెను. గండశిలల మధ్య సన్నపు ఇరుకుదారులు వానికి క్రొత్త కావు. చుక్కలవెలుగున వాడు వాని నతిసులభముగా దాటి దారి కురించిపోగలిగెను. కాని ఎటు చూచినను శత్రుసైనికులు సెగళ్ళు నంటించి ఉండుటచేతను తురకజట్లుమధ్య సెగల వెలుగున కనపడకుండ జారుట కష్టసాధ్యమగుచుండెను.

విలంబము పనికిరాదు. కాని కష్టమయినా చేయవలసినపని చేసి శత్రులకంట కారము జల్లి చల్లగా జారిపోకతప్పదు. త్వరలో చంద్రోదయ మగును వెన్నెల వెలుగున శత్రువుల తప్పించుకొనుట అసాధ్యము. కాబట్టి వాడు నలుప్రక్కల పరికించి ఏ రెండు సెగళ్ళమధ్య కాంతిస్థల తక్కువగా నున్నదో ఆ కాంతిస్థలము మధ్యనుండి వెడలిపోనిశ్చయించెను.

అక్కడ గండశిలలు నీడలు వాని ప్రయత్నమునకు కొంత తోడుపడుచుండెను. ఎలాగయితే నేమి రాతినీడల నడుమ చీకటిచాటున శత్రువుల కనుగప్పి వాడు మెల్లగా బయటకు రాగలిగెను. ఇక తరువాత ప్రయాణమంత ప్రయాసము కాదను కొని హుషారు తక్కువచేసి నడువసాగెను.

అయ్యయ్యో! చేతికి నోటికి మధ్య నెన్ని గండములు? ఒక పొదచాటునుండి బలిష్ఠ దేహు డొకడు, కలుకు తుఱక ఉరికి మీదపడెను. ఇద్దరును పుచ్చకాయలవలె నేల దొర్లిరి. బాలుడు చిన్ననాటినుండి పంజాపట్లలో పేరొందినవాడే అయిననేమి? ఈ బలిష్ఠదేహుడు భల్లూకమువలె ఈ బాలునిబట్టి "అరే బచ్చా! అరే బచ్చా గుజరాత్ మే సుల్తాను వారి దర్శనానికి ఇపుడు రావాలె" అని ఎడమచేయిపట్టి బలవంతముగా వానిని లాగుకొని పోజొచ్చెను. నిరోధించి లాభం లేదని బన్నీడు గ్రహించినవాడై మంచిదే నవాబుగారి దర్శనము నాకు కావలసినదే లాభదాయకము పదమని వానితోకూడ నడవజొచ్చెను. అక్కడికి కొంచెంతో దూరములేదు. వాని తలపాగా దాచియున్న కంకణ బంగారము బయటపడునేమో? అని వా డడలుచుండెను.

చచ్చినకసరే తనను పట్టినవాని కంట బుగ్గి జల్లియయిన పారిపోవలెనని బన్నీడు పారిపోవుటకు బహువిధముల ప్రయత్నము చేయుచుండెను. కుఱ్ఱవాడు తనమాటకు కద్దుచెప్పక లొంగి నడచుచు మెత్తమెత్తగా కనపడినందున వానివద్ద కత్తి కటారులు కనకాభరణములు ఏమయిన నున్నవో? లేవో తుఱకవాడు పట్టిచూడలేదు. మెల్లమెల్లగా నడచుచునే బన్నీడు తన రొండిలో దాచియుంచిన బీచ్వా పైకితీసెను. బీచ్వా అనునది తేలువలె వంకరగా నుండు కటారు. ఆ కటారు తీసి కండలు తిరిగిన తురకవాని భుజముపై బన్నీడు సత్తువపూని ఒక్కపోటు పొడిచెను.

"చచ్చాను బాబోయ్" అని వాడు బన్నీని చెయ్యి వదలివేసెను. తనచెయ్యి వదలినదే తడవుగ బన్నీడు శరవేగముతో తుర్రుమని పారిపోయెను. తురకవాడు వెంబడించెను.

కొంప మునిగినది! ఇంకేమున్నది? ఎడమచేయి విదిలించుకొనుటలో వాని తలపాగా నేల పడిపోయినది దానితో కంకణముకూడ జారిపడినది. అది లేక బన్నీడు వెళ్ళినను ప్రయోజన మేమున్నది? వెనుకకు పోయియైన తలపాగతో కంకణము తిరిగిపట్టుకొనవలెను. అని అనుకొనుచు వాడు వెనుకకు మరలెను.

వానిని వెంబడించుచు వచ్చుచున్న తురకవాడు ఈ బాలు డెటుబోయెనో గురింపజాలక తికమక పడుచుండెను. వీడు కొంతదూరము వెనుకకువచ్చి ఒక పెద్దబండరాతిమాటున దాగెను. తురకవాడు ఆ రాత్రి ప్రక్కనుండిపోయె నేకాని బాలు డున్నజాడ కనిపెట్టలేకపోయెను.

చిన్నవాడు మరికొంతదూరము వెనుకకు నడచి వెదకుకొనుచు రాగారాగా పడిపోయినచోట తలపాగా కంకణముతోకూడ క్షేమముగా పడియుండెను. బ్రతుకుజీవుడా! అనుకొని భగవంతునికి వేవేల వందనములు చేయుచు బలేబలే యనుకొనుచు బాలుడు మరల మహోత్సాహముతో బయలుదేరెను. [కొరవ పైవారం]